


TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక




సంపుటి: 16 | సంచిక : 72 | ఆదివారం 5. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోంది



- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- పోలీస్ శాఖలో 20 వేల ఖాళీలు ఉంటే కేవలం 5 వేల పోస్టులకే అనుమతి ఇవ్వడం నిరుద్యోగులను మోసం చేయడమే
- రెండేళ్లలో 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?
- నిరుద్యోగుల పక్షాన బీజేపీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుంది
- వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ఎదురు తిరిగిన వారిపై అక్రమ కేసులు

## నేటి తరానికి ఆదర్శ నేత కొణిజేటి రోశయ్య

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- రవీంద్రభారతిలో రోశయ్య 93వ జయంతి
- బడ్జెట్ ప్రతిపాదనలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేవారు.
- రాష్ట్రాన్ని ఆర్థికంగా ఎలా ముందుకు తీసుకెళ్లాలో ప్రభుత్వానికి విలువైన సలహాలు ఇచ్చేవారు'



## ఉల్లి రైతులకు క్వింటాల్‌పై 13% ధర పెంపు

- ధర తక్కువగా ఉండటంతో కష్టాల్లో ఉన్న దేశవ్యాప్త ఉన్న ఉల్లి రైతులు
- ఇప్పుడు క్వింటాల్‌కు రూ. 2,125 కు చేరింది.
- ఈ సీజన్‌లో ఇది ఐదో సారి పెంపు..
- గతంలో కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ ఉల్లికి రూ. 1,875 మద్దతు ధం
- ఉల్లి రైతులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది.

## నాలుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు.. '



- నాలుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు..
- జూన్ నెలలో మందకొడిగా సాగిన రుతుపవనాలు
- అతిభారీ వర్షాల హెచ్చరికలతో పాటు రాష్ట్రంలోని మరో తొమ్మిది జిల్లాల్లో భారీ వర్షాలు




## కొత్త పేర్లు ఇచ్చేది లేదు.

- టీఆర్ ఎస్ పేరుపై న్యాయ పోరాటానికి సిద్ధం: కవిత
- ఈసీ నుంచి వచ్చిన 2 అభ్యంతరాలకు కల్వకుంట్ల కవిత స్పందిస్తూ సమాధానం
- ఈసీ కోరినట్లు ప్రత్యామ్నాయంగా కొత్త పేర్లు ఇచ్చే ప్రసక్తే లేదు

# కేసీఆర్‌కు 1000 ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చింది?



## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారు
- 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభ
- తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు.
- రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు
- రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు
- కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా?
- కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా?
- మిడ్జిల్ ను భట్టి దద్దత తీసుకోవాలి..
- కేసీఆర్‌కు ఉరేసినా తప్పులేదు..

మిడ్జిల్:తెలంగాణ వాణి)

ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.“ మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది.



## రంకెలు వేసినంత మాత్రాన.. అంకెలు మారవు



- మాజీ మంత్రి హరీశ్‌రావు
- బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ.5.16 లక్షల అనడం అవస్తం
- కాంగ్రెస్ చేసిన రూ.15 వేల కోట్ల అప్పును కూడా బీఆర్‌ఎస్ ఖాతాలో చూపారు
- రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారిపోవా?
- బీఆర్‌ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన మొత్తం అప్పు రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే.
- కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కేసీఆర్ అమలు
- నిధులు లేవని కేసీఆర్ ఏనాడూ సంక్షేమ పథకాలను ఆపలేదు.
- ఎన్నో చేస్తామని ఆనాడు కాంగ్రెస్ నేతలు బాండ్లు రాసిచ్చారు.
- కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోంది'



## అప్పుల పేరిట కాంగ్రెస్, బీఆర్‌ఎస్ డ్రామా..

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- తెలంగాణలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలకులు రాష్ట్రానికి చేసింది శూన్యం
- కేంద్ర నిధుల మళ్లింపు..

# ఇంధన సంక్షోభాన్ని భారత్ విజయవంతంగా ఎదుర్కొంది

## దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

- శంలోనే తొలి గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ-పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ప్రారంభం
- దాంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- “పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభానికి ముందు భారత్ 25-26 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంది.






## హరీష్ రావు దళిత బిడ్డల గురించే అడుగుతున్నారు.

- బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్
- ఒక దళిత బిడ్డ చెప్పుల కంపెనీకి గురుకులాల్లో టెండర్ ఇవ్వమంటే కూడా ఇవ్వలేదు,
- ఈ విషయాన్ని రేవంత్ రెడ్డికి చెప్పి వచ్చిన మాట వాస్తవం కాదా?

## జులై 20నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

### కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

దిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ( జులై 20నుంచి ప్రారంభం కానున్నాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఆగస్టు 13 వరకు ఈ సమావేశాలు కొనసాగుతాయని చెప్పారు. ఈ సమావేశాల్లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసే ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయి.



## అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలి
- ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.



ఆదివారం 5. 7. 2026


# పాకిస్తాన్‌కు షాకిచ్చిన కేంద్రం

దేశ సార్వభౌమత్వానికి, అంతర్గత భద్రతకు ముప్పుగా పరిణమించిన ఉగ్రవాద మూకల ఆట కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో పలు విధ్వంసక చర్యలకు పాల్పడుతున్న 23 మందిని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా ఉగ్రవాదులుగా ప్రకటించింది. యూఏపీఏ సెక్షన్ 35 కింద వీరిని అధికారికంగా ఉగ్రవాదుల జాబితాలో చేర్చినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ జాబితాలో చేరిన వారంతా జైషే మహ్మద్ (జీవవీ), లష్కరే తోయిబా (ూమ), జమాత్-ఉద్-దవా, ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (ు=ఖీ) వంటి నిషేధిత సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నట్లు తేలింది. వీరంతా సరిహద్దుల అవతల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఉగ్రవాదులు ప్రధానంగా నిధుల సమీకరణ, కొత్తవారిని రిక్రూట్ చేయడం, వారికి ఆయుధ శిక్షణ ఇవ్వడం వంటి విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారు. తాజా జాబితాలోని 23 మందిలో 17 మంది పాకిస్థాన్‌కు చెందిన పౌరులు కాగా, ఆరుగురు భారతీయ పౌరులు ఉన్నారు. వీరు పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ తో పాటు పాకిస్థాన్‌లోని వివిధ ప్రాంతాల్లో తలదాచుకుంటూ భారత్‌పై కుట్రలు పన్నుతున్నారు. డ్రోన్‌ల ద్వారా సరిహద్దుల్లోకి ఆయుధాలు, మందుగుండు సామగ్రిని చేరవేయడం, అలాగే జమ్ముకశ్మీర్‌లో భద్రతా దళాల కదలికలపై నిఘా ఉంచి దాడులకు ప్లాన్ చేయడం వంటి పనులు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో జాతీయ దర్యాప్తు సంస్థ (చీ×ూ) ఈ ముఠాల ఆర్థిక వనరులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం లభిస్తుంది. ఈ చట్టం కింద ఒక వ్యక్తిని ఉగ్రవాదిగా ప్రకటించడం ద్వారా ఆయా వ్యక్తులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను నిలిపివేయవచ్చు. వారి స్థిర, చరాస్తులను జప్తు చేయడంతో పాటు విదేశాల నుంచి వారికి అందే ఆర్థిక వనరులను పూర్తిగా అడ్డుకొనేందుకు వీలవుతుంది. ఈ 23 మందిలో పలువురు గతంలో దేశంలో జరిగిన దాడులతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయి. 2016 నవంబర్ 29న కశ్మీర్‌లోని నగ్రోటా ఆర్మీ క్యాంప్, 2022 ఏప్రిల్ 22న జమ్మూలోని సుంజ్వాన్ సమీపంలో భద్రతా బలగాలపై జరిగిన దాడుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ ఉగ్రవాదులంతా భారత్‌ను నిరంతరం అస్థిరపరచడమే లక్ష్యంగా పని చేస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ జాబితాలో జైషే మహ్మద్ సంస్థకు చెందిన మసూద్ ఇలియాస్ కాశ్మీరీ, మహ్మద్ ముసాదిక్, ముఫ్తీ మహ్మద్ అస్గర్ ఖాన్, హఫీజ్ అబ్దుల్ శకూర్‌తో పాటు లష్కరే తోయిబాకు చెందిన ఫిర్దౌస్ అహ్మద్ భట్, హరూన్ రషీద్ గనాయ్, బిలాల్ అహ్మద్ మీర్ ఉన్నారు. అల్ ఖైదా, ఐసిస్ వంటి గ్లోబల్ టెర్రర్ సంస్థలతో లింకులు ఉన్న మహ్మద్ షహీద్ ఫైసల్ కూడా ఇందులో ఉన్నాడు.

సరిహద్దు అవతల సురక్షిత స్థావరాల నుంచి ఆపరేట్ చేస్తున్న ఇలాంటి శక్తులపై భారత్ కఠిన వైఖరిని అవలంబిస్తోంది. అంతర్జాతీయ సమాజం ముందు పాకిస్థాన్ ద్వంద్వ నీతిని ఎండగట్టడానికి ఈ తాజా చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయి. దేశ రక్షణను పటిష్టం చేయడంతో పాటు టెర్రర్ ఫైనాన్సింగ్ నెట్‌వర్క్‌లను సమూలంగా రూపుమాపడానికి కేంద్ర హోం శాఖ చట్టబద్ధమైన శక్తులన్నింటినీ ఉపయోగించుకుంటోంది.

# ఓటరు జాబితాపై అపోహలు తొలగించాలి: రఫీయొద్దీన్



**ల్లారెడ్డి, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ఎస్ఐఆర్ ఫారాలు ప్రతి ఇంటికి చేరేలా బీఎల్‌ఏలు పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మైనార్టీ సెల్) రఫీయొద్దీన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి, సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు సాయిరాం యాదవ్, బీసీసెల్ మండల అధ్యక్షులు దుర్శెటి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి అర్షద్ పాల్గొన్నారు

## ఆదివాసీల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం



**కుమురం భీమ్ అసిఫాబాద్: జులై 04 (తెలంగాణ వాణి)**
ఆదివాసీల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని బహుజన్ సమాజ్ పార్టీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతకరం హజరైన కార్య కర్తలనుద్దేశించి మాట్లాడుతూ ఆదివాసీల భూ హక్కులు చాలామంది గోండు,కొలాం, నాయక్‌పోడ్,ప్రధాన్ వంటి ఆదివాసీ కుటుంబాలకు సాగు చేస్తున్న భూములపై పూర్తి హక్కులు లేవు.ఫారెస్ట్ రైట్స్ ఆక్ట్ కింద ఆదివాసీలు హక్కుల కోసం దరఖాస్తులు పెట్టుకుంటే స్థానిక ఎమ్మెల్యే కనీసం ఆదివాసీల పట్ల చిత్తశుద్ధితో లేకుండా ఆది వాసీలను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసీ ప్రజలకు విద్య అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు మారు మూల తండాలు,గూడేలలో పాఠశాలలు ఉన్నా ఉపాధ్యా యుల కొరత,రవాణా సమస్యలు,మధ్యలో చదువు మానివేయడం వంటి సమస్యలు ఉన్నాయని రామచంద్రం అన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యకు విద్యార్థులను ప్రోత్సహించే బాధ్యత నుండి స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యాయని అన్నారు.ఆదివాసీల ఆరోగ్యం విషయంలో కూడ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయ ని అన్నారు.గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు వైద్య సేవలు సమయానికి అందకపోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దూరంగా ఉండటం,అంబు లెన్స్ సౌకర్యం ఆలస్యం కావడం వంటి సమస్యలు ఉన్నాయి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఆదివాసీల కోసం అనేక వాగ్దానాలు చేశారని అవి నేడు అమలు కావడం లేదన్నారు.అందుకే ఆది వాసీలు బహుజన ఉద్యమం లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వారితో పాటు ఎస్సీలు ముస్లిం లు బహుజన రాజ్యాధికారం కోసం బెహన్ జీ మాయావతి నాయకత్వంలో పని చేయా లని కోరారు.కేంద్రంలో అధికా రంలో ఉన్న బిజెపి మతం పేరు మీద ప్రజలను విడదీసి నీచ రాజకీయాలకు పాల్పడు తుందన్నారు.మనం అందరం ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ కల్లెపెల్లి రాజేందర్ పార్లమెంట్ ఇంచార్జ్ సాలం బిన్ హసన్ జిల్లా అధ్యక్షుడు దుర్గం తుకరాం,జిల్లా ఉపాధ్యక్షుడు ముదస్సీర్ హుస్సేన్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహ్మద్ సిరాజుద్దీన్, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇన్చార్జి కనక ప్రభాకర్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చునార్ కర్ చరణ్ దాస్ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వ్యసనంతో మహిళను కిడ్నాప్ చేసి దోపిడీ, హత్యాయత్నం చేసిన నిందితుడి అరెస్ట్

### సాంకేతిక ఆధారాలతో కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు

**కరీంనగర్:జులై 04 (తెలంగాణ వాణి ప్రతినిది)**
ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌లో భారీగా డబ్బులు నష్టపోయి,అప్పుల ఒత్తిడితో మహిళను కిడ్నాప్ చేసి, బంగారు ఆభరణాలు దోచుకుని హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.జులై 1 ఉదయం 10.00 గంటలకు కరీంనగర్ టవర్ సర్కిల్ సమీపంలోని లేబర్ అడ్డా వద్ద కూలీ పనికి వేచి ఉన్న గంగాధర లక్ష్మి (55) అనే మహిళ అదృశ్య మైన ఘటనపై తొలుత కరీంనగర్-3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తులో మహిళను కిడ్నాప్ చేసి దోపిడీ చేసి హత్యాయత్నానికి పాల్పడి నట్లు తేలడంతో కేసును కరీంనగర్-1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో గొల్లపల్లి గ్రామా నికి చెందిన ధమ్మ దినేష్ రెడ్డి (21),డిగ్రీ ద్వితీయ సంవత్స రం విద్యార్థి ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించారు. నిందితుడు ఐ×ఖఔ×చీ,జియో లాటరీ వంటి ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్,కలర్ ట్రేడింగ్ గేమ్స్‌కు బానిసై సుమారు రూ.4 లక్షలు నష్టపోయాడు. అదనంగా పలు లోన్ యాప్‌ల ద్వారా అప్పులు తీసుకుని వసూళ్ల ఒత్తిడిని ఎదుర్కొం టుండటంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నేరానికి పథకం రచించాడు.

నేరానికి వారం రోజుల ముందే నగరంలోని పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించిన నిందితుడు,01-07-2026 న టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద ఒంటరిగా ఉన్న బాధితురాలిని లక్ష్యంగా ఎంచుకున్నాడు.ర్యాపిడో బైక్‌ను బుక్ చేసి బాధితురాలిని తిమ్మాపూర్ వైపు తీసుకెళ్లి,అనంతరం నుస్తులాపూర్ గ్రామ శివారులో పొలాల వైపు తీసుకెళ్లాడు.అక్కడ బాధితురాలిపై దాడి చేసి ఆమె వద్ద ఉన్న బంగారు పుస్తెలు రెండు, ఐదు బంగారు గుండ్లు,ఒక బంగారు చెవిపోగు (అన్నీ కలిపి ఐదు గ్రాములు), 20 గ్రాముల వెండి మట్టెలను దోచుకున్నాడు. అనంతరం తన నేరాన్ని దాచిపెట్టే ఉద్దేశంతో బాధితురాలిని వ్యవసాయ బావిలోకి తోసివేశాడు. బాధితురాలు బావిలో ఉన్న తాడును పట్టుకుని ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించగా, ఆమె ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రతకకూడదనే ఉద్దేశంతో, బ్రతికితే తనను గుర్తించే అవకాశం ఉందని భావించి, ఆమె పట్టుకున్న తాడును కూడా కత్తిరించి అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే బాధితురాలికి ఈత రావడంతో బావిలో ఉన్న మోటార్ పైపులకు కట్టిన మరో తాడును పట్టుకుని రాత్రంతా బావిలోనే ప్రాణభయంతో గడిపింది. మరుసటి రోజు ఉదయం పొలం వద్దకు వచ్చిన రైతులు ఆమె కేకలు విని తాళ్లు, మంచం సహాయంతో బయటకు తీసి రక్షించారు. అనంతరం ఆమెను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కరీంనగర్‌కు తరలించి చికిత్స అందించారు.

కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు,సీసీ కెమెరా ఫుటేజ్,సెల్‌ఫోన్ విశ్లేషణ, ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ ఆధారంగా నిందితుడిని మార్కెట్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద అదుపులోకి తీసుకున్నారు.విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.

నిందితుడి వద్ద నుంచి నిందితుడి మొబైల్ ఫోన్, బాధితురాలి మొబైల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను, రూ.5,000 నగదు, బాధితురాలి 20 గ్రాముల వెండి మెట్టెలను పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నారు. దోచుకున్న బంగారు ఆభరణాలను కరీంనగర్ టవర్ సర్కిల్‌లోని ఓ నగల వ్యాపారి అయిన వెనుమనోహర చారికి కి విక్రయించి రూ.30,000 పొందినట్లు విచారణలో వెల్లడైంది.ఆ బంగారు నగల వ్యాపారి అయిన వేణు మనోహర చారి వద్ద నుంచి బంగారు పుస్తెలు,ఐదు బంగారు గుండ్లు,20 గ్రాముల వెండి మట్టెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో మిగిలిన ఆస్తి స్వాధీనం,శాస్త్రీయ ఆధారాల సేకరణ,ఇతర సాక్ష్యాల సమీకరణ పూర్తి చేసి త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి
ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, అక్రమ బెట్టింగ్ యాప్‌లు వ్యక్తులను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీసి చివరకు తీవ్రమైన నేరాలకు దారి తీసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి యాప్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే కూలీ పనుల కోసం లేబర్ అడ్డాల వద్ద వేచి ఉండే అమాయకులను లక్ష్యంగా చేసుకుని కొందరు నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇటీవల ఇదే తరహాలో కూలీ పనికి తీసుకెళ్తామని చెప్పి ఒక వ్యక్తిని గదిలో నిర్బంధించి దాడి చేసి నగదు దోచుకున్న కేసును కూడా కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు ఛేదించిన విషయాన్ని గుర్తు చేశారు.

కూలీలు అపరిచిత వ్యక్తులను నమ్మి ఒంటరిగా వెళ్లవద్దని, పనికి తీసుకెళ్లే వ్యక్తుల వివరాలు, వాహనం నంబర్, గమ్యస్థానం వంటి సమాచారాన్ని తప్పనిసరిగా కుటుంబ సభ్యులకు లేదా తోటి కూలీలకు తెలియజేసి వెళ్లాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కేసును అత్యంత చాకచక్యంగా,సాంకేతిక ఆధారాలతో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్ కె.రామచందర్ రావు,ఇన్స్పెక్టర్ తిరుమల్, ఎస్సైలు సుమన్,చేరాలు, భాస్కర్,హెడ్ కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్,పోలీస్ కానిస్టేబుళ్లు లక్ష్మిపతి,రాజ్‌కుమార్, ప్రశాంత్‌లను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ అనుకూలం..

పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణ అత్యంత అనుకూలమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. విక్టోరియా(ఆస్ట్రేలియా) శాసనమండలి ప్రభుత్వ విప్ లీ టార్లామిస్ శనివారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ప్రధానంగా తెలంగాణ-విక్టోరియా మధ్య వాణిజ్య, సాంకేతిక సహకారంపై చర్చించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్, స్టార్టప్ ఎకోసిస్టమ్, విద్య, నైపుణ్యాభివృద్ధి, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్, ఎంటర్ టైన్ మెంట్ తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు చర్యలు



తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా తెలంగాణను గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్‌గా తీర్చి దిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలను మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా రాష్ట్రంలో ఇండస్ట్రియల్ ఎకో సిస్టంను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు. తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని.. ఏయే అంశాల్లో కలిసి పనిచేసేందుకు అవకాశాలున్నాయో గుర్తించి.. ఆ దిశగా సమగ్ర రోడ్డు మ్యాప్‌ను సిద్ధం చేసుకుని ముందుకెళ్తామని విప్ లీ టార్లామిస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ సంజయ్ జాజు పాల్గొన్నారు.

# అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత: మంత్రి పొంగులేటి

క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డేబుల్ ఎల్ఐజీ అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

క్యూర్ పరిధిలో...
ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డేబుల్ ఎల్ఐజీ అర్బన్ హౌసింగ్‌పైనా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా



తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ, హౌసింగ్ విభాగాల అధికారులు సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా పేదలకు ఇళ్లు అందించే విధంగా అవసరమైన కార్యాచరణను రూపొందించాలన్నారు. స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలనని పేర్కొన్నారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నామని.. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత ఖరారు చేస్తామని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డీఐజీ, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా ఉంటాయని చెప్పారు. విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వీపీ గౌతమ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల అభివృద్ధే లక్ష్యం.. సీతక్క

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తిర్మన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపనలు చేశారు. రాంపూర్ తండా నుండి వెంగల్ పాడ్ తండా వరకు రూ.5.48 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణానికి, అలాగే కేకే తండా నుండి మెగ్యానాయక్ తండా వరకు రూ. 2.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం తిర్మన్ పల్లిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అదనపు సదుపాయాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించిన వసతి గృహభవన సముదాయం, కిచెన్ డైనింగ్ హాల్ లను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మంత్రితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులలో పాల్గొనడం ఎంతో



సంతోషం కలిగించిందని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. పిల్లలు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయిలో రాణించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా రూరల్ నియోజకవర్గంలో గిరిజన తండాలు, ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఏకధాటిగా వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా స్థానిక ప్రజలు, గిరిజనులు మంత్రికి ఘనస్వాగతం పలికి, ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినులతో కలిసి సంప్రదాయ గిరిజన నృత్యంలో మంత్రి పాల్గొన్నారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగ రావు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తిర్మన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు

# త్వరలో సాగునీటి సమస్యకు చెక్ !

దామరచర్ల : మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న దున్నపోతుల గండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టు నిర్మాణ పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనుల నాణ్యత, నిర్మాణ వేగం, సాంకేతిక అంశాలను సమీక్షించారు. మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దున్నపోతుల గండి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తయితే మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు రైతులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం ఈ ప్రాంత రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుడి చంద్రశేఖర్



**పటాన్ చెరు/పెద్ద శంకరంపేట, జూలై 4 తెలంగాణ వాణి రిపోర్టర్:**
దూప, దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మెదక్ జిల్లా పెద్దశంకరంపేటకు చెందిన ప్రముఖ పురోహితులు గుడి చంద్రశేఖర్ రెండో సారి నియ మితులయ్యారు. హైదరాబాద్లోని తెలంగాణ సారస్వత పరిషత్ హాల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బస్వరాజు శ్రీనివాస్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడి బాధ్యతలు అప్పగించినందుకు గాను సంఘం రాష్ట్ర అధ్య క్షుడు వాసుదేవశర్మ కు, మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వరశర్మ కు గుడి చంద్రశేఖర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి ద్వారా అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం : కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జూలై 04 (తెలంగాణ వాణి)**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని, ఆయన పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం, సామాజిక న్యాయం కోసం పోరాడిన వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్తో పాటు వివిధ శాఖల అధికారులు, కురుమ సంఘం నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## రాయికల్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు రండి

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన ముదిరాజ్ సంఘం నాయ కులు



**సైదాపూర్, జులై 04 (తెలంగాణ వాణి విలేకరి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించే పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఫార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు రాయికల్ గ్రామ ముదిరాజ్ సంఘం ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ నిర్మాణం వివరాలు తెలుసుకుని అభినందనలు తెలపారు. ఈ సందర్భంగా రాయికల్ ముదిరాజ్ సంఘం సభ్యులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాయికల్ ఉప సర్పంచ్ కొలకాని మమతా -తిరుపతి, ఎలవేణి కనుక రాజయ్య, కొలకాని మైసయ్య, కొలకాని సారయ్య, బోనగిరి సారయ్య, ఎలవేణి రాజు, కొలకాని వెంకటేష్, గణపతి విజయ్, కొలకాని రమేష్, కొలకాని అజయ్, గణపతి సాయి తదితరులు పాల్గొన్నారు.

## శనివారం సందర్భంగా కొల్లూరు ఆలయంలో ప్రత్యేక పూజలు



**తెల్లాపూర్, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
శనివారం సందర్భంగా కొల్లూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి సుందర పుష్పాలతో విశేష అలంకరణ నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అర్చనలు, నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. రంగురంగుల పుష్పాలతో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## ఏలియన్స్ స్పేస్ స్టేషన్ సమీప రహదారి మరమ్మతులకు ప్రభాకర్ రెడ్డి చొరవ



**తెల్లాపూర్, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి చొరవతో ఏలియన్స్ స్పేస్ స్టేషన్ సమీపంలోని దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేపట్టారు. చాలా కాలంగా గుంతలతో అధ్వానంగా మారిన ఈ రహదారి కారణంగా స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల విజ్ఞప్తిపై స్పందించిన ప్రభాకర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారి మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానని, ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# సింగరేణి మనుగడకు కేంద్రం జోక్యం చేసుకోవాలి

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**కొత్తగూడెం సింగరేణి, జూలై 04 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) మనుగడను కాపాడేందుకు, సంస్థ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి సింగరేణి భవిష్యత్తు, కొత్త బొగ్గు గనుల కేటాయింపు, సంస్థ ఆర్థిక బలోపేతం తదితర అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక, నిర్వహణాపరమైన సవాళ్లను ఎదుర్కొంటోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా సంస్థ ఆర్థిక పరిస్థితి బలహీనపడిందని ఆరోపించారు. అలాగే పలు గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో భవిష్యత్తులో కొన్ని గనులు మూతపడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర



ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో తదితర సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన సుమారు రూ.56 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తాడిచెర్ల బొగ్గు బ్లాక్--××, మణుగూరు పీకే ఓసీ--×× డిప్‌సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టులను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఇల్లందు పూసపల్లి ఓసీ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించేలా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్--××లో సుమారు 277 మిలియన్ టన్నులు, మణుగూరు పీకే ఓసీ--×× డిప్‌సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టులో సుమారు 215 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ గనులను సింగరేణికి కేటాయిస్తే సంస్థ భవిష్యత్తు బలోపేతం కావడంతో పాటు వేలాది మంది కార్మికుల ఉపాధికి శాశ్వత భరోసా లభిస్తుందని వివరించారు. మణుగూరు ప్రాంతంలోని ప్రస్తుతం ఉన్న గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో పీకే ఓసీ--×× డిప్‌సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం అత్యంత అవసరమని అన్నారు. ఈ ప్రాజెక్టు ఫైనాన్షియల్ బిడ్ వేలంలో సింగరేణి తప్పనిసరిగా పాల్గొనేలా ఆదేశాలు జారీ చేసి, ఆ గనిని సింగరేణికే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. బొగ్గు తవ్వకాల రంగంలో సింగరేణికి శతాబ్దకాల అనుభవం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం కలిగిన ఉద్యోగులు, సమర్థవంతమైన యంత్రాంగం, బలమైన మౌలిక సదుపాయాలు ఉన్నందున ఈ ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహించే పూర్తి సామర్థ్యం సంస్థకు ఉందని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ అంశాలపై తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంతో కేంద్రం సమీక్ష నిర్వహించి, కొత్త గనుల కేటాయింపు, బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన వినతిపత్రంలో కోరారు. దీంతో వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రతతో పాటు తెలంగాణ పారిశ్రామికాభివృద్ధి, దేశ ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి : జులై 4, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన దొడ్డి కొమురయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. సామాజిక న్యాయం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, సిపిఓ హరికృష్ణ, డి ఐ ఈ ఓ నరేంద్ర, డిడబ్ల్యు ఓ సుధారాణి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజా సంఘాల నేతలు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**
దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు దివ్యాంగుల దైనందిన జీవితంలో ఎంతో



ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మరింత స్వావలంబనతో ముందుకు సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని కోరారు.

**రైతులను అధికారులు చైతన్యపరచాలి**
పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తూ, ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులను అధికారులు చైతన్య పరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పంట మార్పిడి విధానాలను విస్తృతంగా అమలు చేయాలని, కూరగాయల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు అనుసరించేలా అవగాహన



కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.
యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి రైతులకు కావాల్సినంత అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని, ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్లు స్వయంగా నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో 71.45 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి అయిందని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించి 100% పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాపించే అవకాశ మున్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఓటు పరిరక్షణలో బీఎల్‌ఏలదే కీలక పాత్ర : గట్టు యాదవ్



**వనపర్తి, జూలై 4 (తెలంగాణ వాణి)**
ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో బీఎల్‌ఏలు కీలకంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. శనివారం వనపర్తి మండలంలోని కాసింనగర్, నాగమ్మ తండాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించి బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. ప్రతి అర్హుడి ఓటు పరిరక్షణకు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను లోపాలు లేకుండా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, మాజీ జెడ్పీటీసీ ధర్మనాయక్, డేగ మహేష్ రెడ్డి, చిట్యాల రాము సర్పంచ్, రాజమ్మ గోవిందు రాము, నాయక్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్వేషణ విభాగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

**నూతన అధికారుల దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్లిన ఎఐటియుసి**

**కొత్తగూడెం సింగరేణి, జూలై 04 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కార్పొరేట్ ఏరియాలో అన్వేషణ విభాగంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జనరల్ మేనేజర్ కే.పంకజ్, హెచ్ ఓ డి (డిజిఎం) వీర్రాజు ను కార్పొరేట్ ఎఐటియుసి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో శనివారంమర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి మాట్లాడుతూ అన్వేషణ విభాగ కార్మికుల పదోన్నతి విధానాన్ని మరింత మెరుగుపరచాలని కోరారు. డ్రిల్లింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయాలని, పాత డ్రిల్లింగ్ యంత్రాల స్థానంలో ఆధునిక యంత్రాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని వివరించారు. అలాగే అన్వేషణ విభాగ వర్క్‌షాప్‌కు అత్యాధునిక యంత్ర సామగ్రిని సమకూర్చి శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అన్వేషణ విభాగంలో నెలకొన్న పలు కార్మిక, పరిపాలనా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి



పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికుల సంక్షేమం, శాఖ అభివృద్ధి పరస్పరం ముడిపడి ఉన్న అంశాలని, ఈ దిశగా యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, సహాయ కార్యదర్శి సామల రాము, ఉపాధ్యక్షుడు కె.డబ్ల్యూ. క్రిస్టఫర్, పిట్ కార్యదర్శి బండి సదానందం, పిట్ సహాయ కార్యదర్శి తుమ్మ రవికుమార్, దావా వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు శంకర్, ఉమామహేశ్వరరావు, పుల్లాచారి, నవ్య, అనూష, తిరుమలరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, లోన్ కంపెనీల పేరుతో ఫోన్ చేసి ఆధార్, బ్యాంకు వివరాలు, ఓటీపీలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని హెచ్చరించారు. ఇటీవల జిల్లాలో ఇన్‌స్టాగ్రామ్ నకిలీ ఖాతాల ద్వారా బ్లాక్‌మెయిల్, ముద్ర లోన్ పేరుతో మోసాలు, క్యూఆర్ కోడ్ స్కామ్‌లు, ఓఎల్‌ఎక్స్ మోసాలు, క్రెడిట్ కార్డు, కేవైసీ పేరుతో మోసాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ వారం జిల్లాలో మొత్తం 9 సైబర్



ఫిర్యాదులు నమోదయ్యాయని, ప్రతి కేసుపై సైబర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. “గోల్డెన్ అవర్”లో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు.



## బీమాక్ సొసైటీలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**తెల్లాపూర్ జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బీమాక్ సొసైటీ ఆధ్వర్యంలో, కాంటినెంటల్ ఆస్పత్రి సహకారంతో బీమాక్ సొసైటీ కమ్యూనిటీ హాల్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు చిన్నారులకు ప్రత్యేక పీడియాట్రిక్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో బీమాక్ సొసైటీ, సైబర్ సిటీ అపార్ట్‌మెంట్స్ కు చెందిన నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించు కున్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన బీమాక్ సొసైటీ సభ్యులకు, కాంటినెంటల్ ఆస్పత్రి వైద్య బృందానికి మరియు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## వర్షాకాల సన్నద్ధతపై మున్సిపల్ అధికారులతో చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ సమీక్ష

**ఆదిలాబాద్, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మున్సిపల్ అధికారు లతో సమీక్ష నిర్వహిం చారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ కాకుండా కాల్వలు, డ్రైనేజీలను శుభ్రం చేసి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల కోసం 90000 18842 టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాల సమయంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ, మలేరియా నివారణకు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



**నిర్మల్ - బాసర జూలై 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ముథోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సాధికారత వైపు అడుగులు వేయాలి : ఏ. శ్రీనివాసరెడ్డి



**మందమర్రి, జూలై 4 (తెలంగాణ వాణి)**
మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ. శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంచిర్యాలలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సఖి సహకారంతో 100 రోజుల కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నిర్వహించిన పరీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుట్టు శిక్షణను ఉపాధి అవకాశంగా మలుచుకోవాలని, చదువు మధ్యలో నిలిచిపోయిన వారు ఓపెన్ 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ద్వారా విద్యను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ పురుషోత్తం నాయక్, ప్రాజెక్టు అధికారి ఎం. శ్రీనివాస్, సఖి క్లబ్ ప్రతినిధులు, శిక్షణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు



**మందమర్రి, జూలై 4 (తెలంగాణ వాణి విలేకరి):**
మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు కనకం రవీందర్, దాసరి రాజనర్సు, కోడెం శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణి అంశాలపై వాస్తవాలతో చర్చించాలే తప్ప వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. బాల్క సుమన్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొంటూ, ఆయనపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలొ పల్లె నరసింహులు, దాసరి అనిల్, డబ్బ్యా సురేందర్, బండ రవి, గొర్రె రాజేంద్ర ప్రసాద్, మొగురం శ్రీని వాస్, జూల శ్రీనివాస్, సట్టు పోశం, రవివర్మ, పెరుగు వెంకటేష్ పాల్గొన్నారు

## కుక్ పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి జులై 04 (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి పట్టణంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలొ కుక్ పోస్టు కు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలు మాత్రమే దీనికి అర్హులని 01-07-26 సంవత్సరానికి 18 నుండి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్థానిక నివాస ధ్రువపత్రంతో పాటు, ఆధార్ కార్డు తో ఈ నెల 07 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## విఠల్--రుక్మిణి పాదయాత్రలో భోస్లే మోహన్‌రావు పాటిల్



**నిర్మల్ - భైంసా: జూన్ 04(తెలంగాణ వాణి ప్రతినిధి)**
మహారాష్ట్రలోని పండర్‌పూర్ శ్రీ విఠల్--రుక్మిణి దేవస్థానానికి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కాలినడక పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్ పాల్గొన్నారు.నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలోని భైంసా మండలం,పరిసర గ్రామాల నుంచి బయలుదేరిన భక్తులతో కలిసి ఆయన భజనలు చేస్తూ పాదయాత్రలో నడిచారు.ఈ సందర్భంగా యాత్రలో పాల్గొంటున్న ప్రతి భక్తుడిపై శ్రీ విఠల్--రుక్మిణి స్వామివారి కరుణాకటాక్షాలు ఉండాలని, కాలినడక యాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు.అనంతరం భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్‌తో పాటు పలువురు నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి, ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహించాలి

- కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**ఆదిలాబాద్, జులై : 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, వైద్య శాఖ, ఇతర శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 2026 - 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఏపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుంచి కలెక్టర్ రాజర్షిషా, ఐటిడిఏ పీఓ మంద మకరందు, డి. ఎం. ఎచ్. ఓ. డా. సాధన. వ్యవసాయ అధికారి రవీందర్, డిఈఓ మాధవి, డీఐఈఓ గణేష్ జాదవ్, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: జిల్లా కలెక్టర్

**ఎంపి, ఎమ్మెల్యేలతో కలసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్**



**ఆదిలాబాద్, జులై : 04 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. 80వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్, బోథ్ శాసనసభ్యులు పాయల శంకర్, అనిల్ జాదవ్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, వెట్టిచాకిరి నిర్మూలనకై ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య ఆశయాలు అమూల్యమైనవని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తిని తలుచుకుంటూ, సమాజ అభ్యున్నతికి, జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎంపీ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య మహోన్నత వ్యక్తి అని, నాటి దోపిడీ వ్యవస్థపై ఆయన చూపిన ధైర్యం చిరస్మరణీయమని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఆయన ఆశయాల సాధనకు పాటుపడాలని కొనియాడారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహనీయుల చరిత్రను, త్యాగాలను భావితరాలకు అందించేందుకే జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించు కుంటూ వారిని స్మరించుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, బిసి సంక్షేమ శాఖ అధికారి సోనియా, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

**దిశా సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, జులై : 04 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును వేగవంతం చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ గోడం నగేశ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ పీవో మంద మకరందు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుష, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గత ఏడాది కాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, భౌతిక, ఆర్థిక పురోగతి, పెండింగ్ పనులపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, పంచాయతీరాజ్, వ్యవసాయం, ఐటిడిఏ, విద్యుత్, వైద్య ఆరోగ్యం, విద్య, మహిళా, శిశు సంక్షేమం, ఉద్యానవనం, అటవీ, గిరిజన సంక్షేమం, క్రీడలు, పౌర సరఫరాలు, బీఎస్ఎన్ఎల్, జాతీయ రహదారులు, లీడ్ బ్యాంక్ తదితర శాఖల పనితీరును పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర నిధులతో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో జాప్యానికి తావులేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. గత సమావేశం అనంతరం పనుల్లో పురోగతి కనిపించిందని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ కావడంతో లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం, ఆరోగ్య సేవలను మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనం, అల్పాహార కార్యక్రమాలు నాణ్యంగా అమలయ్యేలా చూడాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశ సమావేశం నిర్వహించి జిల్లాలోని సమస్యలను సమీక్షించి పరిష్కరించాలని తెలిపారు.
ప్రతి శాఖ పనితీరును విడివిడిగా సమీక్షించి సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలని, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ కింద అర్హులైన ప్రతి జాబ్‌కార్డు దారుకు ఉపాధి కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్‌టవర్లు, అటవీ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, రేషన్ బియ్యం పారదర్శకంగా పంపిణీ చేయాలని పేర్కొన్నారు.
ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనుల్లో సమాన పనిదినాలు, సమాన వేతనం అమలు చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడడంతో పాటు రైతులకు యూరియా యాప్ వినియోగంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నచోట పరిష్కారం చూపాలని, నిర్మాణాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జాతీయ రహదారిపై ప్రమాదకర బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్‌డీవో రాథోడ్ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## గాయపడిన వారిని పరామర్శించిన లింగాల కమల్ రాజు

**మధిర, జూలై 4 (తెలంగాణ వాణి):**
మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20వ, 21వ వార్డుల్లో గాయ పడి చికిత్స పొందుతున్న పలువురిని బీఆర్ఎస్ మధిర నియో జకవర్గ ఇన్‌చార్జి, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు శనివారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శిం చారు. 21వ వార్డులో మోకాలి గాయంతో చికిత్స పొందుతున్న బడే మియా కుమార్తె నాగుల్ మీరాభి, ఎర్రుపాలెం డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ నీలం దివ్యను, అలాగే 20వ వార్డులో గాయపడిన ఏర్పుల జైపాల్‌ను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలు కోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ 19వ వార్డు కౌన్సిలర్ వై.వి.అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, 20వ వార్డు ఇన్‌చార్జి ముత్తవరపు ప్యారి, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, 21వ వార్డు ఇన్‌చార్జి వేల్పుల శివ, ఆళ్ల నాగబాబు, ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి, వేముల శీను, కోలకొండ నీలం రమేష్ బాబు, రామాల ప్రకాష్, నాగులవంచ రామారావు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం.



**నిర్మల్, జూలై 04(తెలంగాణ వాణి ప్రతినిధి)**
కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాటి కాలంలో తెలంగాణ ప్రజలను బానిసత్వపు సంకెళ్ళ నుంచి బంధవిముక్తి చేసేందుకు పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఎంతో తెగువతో నిజాం నిరంకుశత్వాన్ని, దొరల ఆగడాలపై వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతుల కార్యక్రమాలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను అందరూ కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారి సత్యనారాయణ, పలువురు సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బోథ్‌లో బీఎల్ఏ-2 సమావేశం విజయవంతం



**బోథ్, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బోథ్ మండల బీఎల్ఏ-2 సమావేశం కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మండల అబ్జర్వర్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సమావేశానికి మండలంలోని బీఎల్ఏ-2లు, సూపర్‌వైజర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్ఏ-2లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి బూత్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు భోజన్నతో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కురుమే మహేందర్, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, అదిలాబాద్ జిల్లా స్పోక్‌పర్సన్ పసుల చంటి, అంజయ్య, సూపర్వైజర్లు షేక్ మొహమ్మద్, షమేందర్, శ్రీనివాస్, దశరథ్, మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేరుగు నరసింహదాస్, వినయ్ రెడ్డి, అరుణ్ కుమార్, నక్కలవాడ సర్పంచ్ నవీన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలి : సీఎస్ సంజయ్ జాజు




**నిర్మల్, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పంట మార్పిడి విధానాలు అవలంబిస్తూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన వ్యవసాయ శాఖ పనితీరును సమీక్షించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చూడాలని, ఎరువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, కాలానుగుణ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొని జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఎరువుల సరఫరా, పారిశుద్ధ్య చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణపై చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిపివో శ్రీనివాస్, డిఈఓ భోజన్న, పాల్గొన్నారు.



## నేడు కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శించనున్న కేటీఆర్

**మహాదేవపూర్ జులై 4 (తెలంగాణ వాణి)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కాళేశ్వరం ప్రాజెక్టులోని కీలకమైన కన్నెపల్లి పంపు హౌస్ ని ఆదివారం సందర్శించనున్నారు. ఈ సందర్భంగా మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ ఈరోజు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టత్మికంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం సరికాదన్నారు. మెడిగడ్డ కుంగితే కన్నెపల్లి పంప్ హౌస్ ఏమైంది అన్నారు. మోటార్లు నడపకపోవటం వలన ప్రాణహిత, గోదావరి నీరు అంత కూడా వృధాగా వెళ్లి కింద ఉన్న సముద్రంలో కలుస్తుందని వాపోయారు. రేపు జరిగే కార్యక్రమనికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి కార్యక్రమన్ని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, ప్రకాష్, అలీం, ఆరుట్ల పవన్, లేతకరి ఆనంద్, ఆడప సంతోష్, కాటారపు శ్యామ్, బడికల మహేందర్, నిట్టూరి సాయి, చకినారపు శశి, మోతె సాయి, ముమ్మడి రాకేష్, రెవెల్లి రాకేష్, రెవెల్లి సతీష్ పాల్గొన్నారు.

## విద్యార్థిని ప్రతిభకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సత్కారం



**కుత్బుల్లాపూర్, జూలై 4 (తెలంగాణ వాణి)**

ప్రతి సంవత్సరం ఐఐటిలో ప్రవేశాలకై నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో ఉత్తరాఖండ్లోని "ఐఐటి రూర్కిలో జియో టెక్నాలజీ" విభాగంలో సీటు సాధించిన కుత్బుల్లాపూర్ సత్యాన్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని " కె.అంజలీదేవి" స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో , పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతు నేటి సమాజంలో బాలురతో పోటీపడుతూ బాలికలు ఎన్నో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని నిదర్శనం విద్యార్థిని అంజలీదేవి అని, పేదరికంలో పుట్టి చదువు పట్ల ఆసక్తితో చిన్ననాటి నుంచి మంచి విద్యతో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అంచలంచెలుగా ఎదుగుతున్న విద్యార్థిని అంజలీదేవి విద్యాభ్యాసానికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, పుట్టిన ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరును తెస్తూ విద్యార్థిని అంజలి దేవి మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ చింతల మానస్, విద్యార్థిని చిన్నాన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి

### బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్



**రాజపేట జూలై: 04(తెలంగాణ వాణి విలేఖరి)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం రాజపేట మండల కేంద్రంలోని గాంధీ కూడలిలో కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ , కురుమ సంఘం మండల కమిటీ అధ్యక్షుడు వస్పరి సుధాకర్ మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చూపిన తెగువ అజరామమైందన్నారు. ఆ మహనీయుని పోరాట క్రమాన్ని తెలంగాణ పౌర సమాజం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దొడ్డి కొమరయ్య నిలువెత్తు విగ్రహాన్ని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని , జనగామ జిల్లాకు దొడ్డి కొమరయ్య పేరును నామకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని ప్రతిభగల పేద విద్యార్థులకు దొడ్డి కొమరయ్య పేరున మెరిట్ స్కాలర్ షిప్ లు ఇచ్చేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈనెల మూడో వారంలో రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే దొడ్డి కుమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మండలంలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులు, కుల సంఘాల నాయకులు, పౌర, ప్రజాస్వామిక వాదులు, మహిళలు, మేధావులు, యువజన,కార్మిక కర్షక, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నేతలు వస్పరి సుధాకర్ ,గవ్వల సిద్ధేశ్వర్, కోరే మల్లేశం, కాకల్ల భరత్, మాయకోటి రాజు, జూకంటి సత్యం, కోరే కృష్ణ, గౌర బాలరాజు, అఖిలపక్ష నేతలు బొడ్డుపల్లి చంద్రశేఖర్, ఎర్రగోకుల జస్వంత్, బెడిద నర్సింలు, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రోగ్రాంను పరిశీలించిన పీసీసీ కోఆర్డినేటర్ సౌజన్య



**హుస్నాబాద్, జూలై 4 (తెలంగాణ వాణి రూరల్):**

హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పీసీసీ కోఆర్డినేటర్ సౌజన్య శనివారం హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి, కూచనపల్లి, తోటపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు, బీఎల్ఏలు, సూపర్వైజర్ల పనితీరును సమీక్షించి, ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, మరణించిన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఒక్క అర్హులైన వారి ఓటు కూడా మిస్ కాకుండా చూడాలని సూచించారు. మూడు గ్రామాల్లో మొత్తం 292 ఆన్లైన్ దరఖాస్తులను పూర్తి చేసినట్లు తెలిపారు. వీరితోపాటు 21 బూత్ ల సూపర్వైజర్స్ బంక చందు, వెన్న రాజు, తోటపల్లి మాలపల్లి సర్పంచులు బంక లక్ష్మి, వెన్న స్వర్ణలత, జీపీవొ రేణుక, జీపీవొ రజిత, బిఎల్ఓ, బిఎల్ఏ లు కె సరోజన, డి లలిత, వి విమల, వెన్న శ్రీమతి బత్తుల రాణి, కోతి వెంకటలక్ష్మి, బంక యశ్వంత్ వర్మ లు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో యువత ముందుకు రావాలి : సీపీఎం

**కొమురవెల్లి, జులై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ దొడ్డి కొమురయ్య అమరుడయ్యారని అన్నారు. ఆయన త్యాగం తెలంగాణ రైతాంగ ఉద్యమానికి స్ఫూర్తిదాయకమని, భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన పోరాటాలకు బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటి యువత ప్రజల హక్కుల పరిరక్షణకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, ఉల్లంపల్లి సాయిలు, నాయకులు కర్రోళ ఎల్లయ్య, ఎండి గోరిమియా, పాకనాటి బాలు, గాంధారి శ్రావణ చారి, గూడెం ఎల్లయ్య, ఏనుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## చల్లూరు పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి: కొల్లి శ్రీనివాస్

**రాజాపేట, జూలై 4 (తెలంగాణ వాణి విలేకరి):**

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గత, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొల్లి శ్రీనివాస్ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ, సర్వే నంబర్ 322లో సుమారు 70.240 ఎకరాల లేఅవుట్కు సంబంధించి అప్పటి పంచాయతీ కార్యదర్శి సమర్పించిన నివేదికలో లోపాలు ఉన్నాయని ఆరోపించారు. అనంతరం డీటీసీపీ అనుమతులు జారీ కాగా, ఆ లేఅవుట్లో తన భూమి కూడా చేరిందని తెలిపారు.ఈ అంశంపై తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం డీటీసీపీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయడం లేదని ఆరోపించారు. తప్పుడు నివేదికల కారణంగా లేఅవుట్ వివాదాస్పదమై, ప్లాట్లు కొనుగోలు చేసిన వందలాది మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. బాధ్యులైన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కమిషనర్ను కోరారు.

## దొడ్డి కోమరయ్య స్ఫూర్తితో సామాజిక ప్రజా పోరాటాలు నిర్వహిద్దాం: కేవీపీఎస్



**నారాయణఖేడ్, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కోమరయ్య వర్ధంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో నారాయణఖేడ్లోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ మాట్లాడుతూ, భూమి, భుక్తి, వెట్టిచాకిరి నిర్మూలన కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కోమరయ్య తొలి అమరవీరుడిగా నిలిచారని పేర్కొన్నారు. దొడ్డి కోమరయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పేదలకు భూములు, ఇళ్ల స్థలాలు, మెరుగైన విద్య, వైద్యం అందించడంతో పాటు కులవివక్ష నిర్మూలన కోసం ప్రజా పోరాటాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎం శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, న్యాయవాది సుభాష్, సంతోష్ కుమార్, గణపతి ,సామాజిక ఉద్యమ సీనియర్ నాయకులు కాన్సిరాం, కెవిపిఆర్ జిల్లా నాయకులు మోహన్ బాబురావు, శ్రీనివాస్, రఘు, సతిష్, తదితరులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ కోర్టును తరలించొద్దని ఆర్డీవోకు వినతి

### హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

**హుస్నాబాద్, జూలై 04(తెలంగాణ వాణి ఆర్ సి)**

హుస్నాబాద్ పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉన్న కోర్టును జిల్లెలగడ్డ గ్రామ పరిధికి తరలించ కుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్నాబాద్ ఆర్డీవో రామమూర్తికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుమారు 22 సంవత్సరాల క్రితం ప్రజలకు సౌకర్యంగా ఉండేలా పట్టణంలో కోర్టు భవనం నిర్మించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్త కోర్టు భవనాల నిర్మాణం పేరుతో పట్టణానికి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలోని జిల్లెలగడ్డ గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమిలో కోర్టు నిర్మించనున్నట్లు ప్రచారం జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం కోర్టు ఉన్న ప్రదేశంలోనే సుమారు ఒక ఎకరం 30 గుంటల స్థలం అందుబాటులో ఉందని, అక్కడే ఆధునిక కోర్టుభవనాలను నిర్మించాలని కోరారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా పాత కోర్టులనే అదే ప్రాంతంలో అభివృద్ధి చేశారని, హుస్నాబాద్ కోర్టును మాత్రం బయటకు తరలించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు




కలిగిస్తుందని పేర్కొన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకుని కోర్టును ప్రస్తుతం ఉన్న ప్రాంతంలోనే కొనసాగించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, సూరంపెల్లి పరశురాములు, యాస శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, భూక్యా తిరుపతి, మాటూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బండి రంజిత్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆర్థిక సాయం

**జమ్మికుంట, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన బండి రంజిత్ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి రూ.5,000, గ్రామ సర్పంచ్ అందే కుమార్, ఉప సర్పంచ్ నామాని విజేందర్ సంయుక్తంగా మరో రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం రూ.10,000 సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందిస్తూ, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాల్వల సదాశివరెడ్డి, వీణవంక మండల సోషల్ మీడియా కన్వీనర్ బావు రాకేష్, వార్డు సభ్యుడు న్యాల రాజు, శివాలయ కమిటీ చైర్మన్ పల్లెబోయిన రాజకుమార్ తదితరులు



పాల్గొన్నారు.

# బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ నూతన కమిటీ ఎంపిక

**జమ్మికుంట, జులై 4, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ కమిటీలను బలోపేతం చేసే క్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు గిన్నారపు మహేందర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా కండె తిరుపతి, కార్యదర్శిగా మాతంగి అశోక్ను నియమించారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ జోన్ ఇంచార్జీ పల్లె ప్రశాంత్ గౌడ్, పార్లమెంట్ ఇంచార్జీ దొడ్డే శ్రీనివాస్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షిరాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు 2028 ఎన్నికల దిశగా బహుజన వర్గాలను



ఏకం చేసి ప్రజా సమస్యలపై పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ అంబాల ప్రభాకర్, కప్పల రవికుమార్, మారపెల్లి మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోడకంచి జెడ్పీ హైస్కూల్లో సోషల్ ఆడిట్

**పటాన్చెరు/జిన్నారం, జూలై 4 (తెలంగాణ వాణి):**

జిన్నారం మండలంలోని కోడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సెంట్రల్ సోషల్ ఆడిట్ అధికారి విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో తరగతి గదులు, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, బాలురు--బాలికల మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలపై పరిశీలన చేపట్టారు. అలాగే పాఠశాల గ్రాంట్లు, పుస్తకాలు, నోట్బుక్స్, యూనిఫాంల పంపిణీ తదితర వివరాలను ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ గౌడ్ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందుతున్న



విద్య, పౌష్టికాహారం, వైద్యం, సహపాఠ్య కార్యక్రమాలపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు నమోదు చేశారు.



## ఉపాధ్యాయుల సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం.

**ఇబ్రహీంపట్నం జూలై 4 (తెలంగాణ వాణి విలేఖరి)**

ఉపాధ్యాయుల టి పి యు ఎస్ సంఘం పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం మండలములోని సంఘ భాద్యులు తహసిల్దార్ బి ఎస్ ఎస్ వరప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమంలో క్రియాశీలక భూమిక పోషిస్తున్నదని, గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పి ఆర్ సి, డి ఏలు, పెండింగ్ బిల్స్ పూర్తిగా చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం సమస్యలను ప్రభుత్వ0 దృష్టికి తీసుకు వెళ్లి త్వరిత గతిన పరిష్కరించాలని కోరారు.ఈకార్య క్రమములో బిఎస్ ఎస్ వరప్రసాద్,నాయబ్ తాహసిల్దార్ కే.ప్రసాద్,ఆర్ ఐ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు వేయలేదంటూ నల్లా కనెక్షన్ తొలగించారంటూ కౌన్సిలర్పై ఆరోపణలు

**హుస్నాబాద్, జూలై 4 (తెలంగాణ వాణి ఆర్సి):**



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ 13వ వార్డులో రాజ కీయ కక్షతో తన ఇంటి తాగునీటి నల్లా కనెక్షన్ తొలగించారని స్థానికుడు పిట్టల రమేష్ వార్డు కౌన్సిలర్పై ఆరోపించారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఇంటి ముందు మురు గునీటి సమస్యను సాకుగా చూపుతూ రాగడి మట్టి పోసి నల్లా పైప్లైన్ను తొలగించారని తెలిపారు. దీనిపై ప్రశ్నించగా, "నాకు ఓటు వేయలేదు.. నువ్వు ఓటు వేసిన నాయకుడి వద్దకే వెళ్లి పనులు చేయించుకో" అంటూ కౌన్సిలర్ దురుసుగా మాట్లాడారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతిని ధులను ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, రాజకీయ కక్షతో తాగునీటి కనెక్షన్ తొలగించడం సరికాదని అన్నారు. తనపై దౌర్జన్యానికి పాల్పడిన కౌన్సిలర్పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు నల్లా కనెక్షన్ను వెంటనే పునరుద్ధరించి, ఇంటి ముందు పోసిన రాగడి మట్టిని తొలగించి న్యాయం చేయాలని అధికారులను కోరారు.

## దొడ్డి కొమరయ్య 81 వ వర్ధంతి ఘనంగా జరిపిన అదనపు కలెక్టర్



**మెదక్ జిల్లా జూలై 4:(తెలంగాణ వాణి ప్రతినిధి)**

తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య 81వ వర్ధంతి సందర్భంగా శనివారం రోజునమెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వం నుంచి బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిపిఓ యాదయ్య,గిరిజన సంక్షేమ అధికారి నీలిమ డీఈఓ రాజు బీసీ సంక్షేమ అధికారులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## అదనపు కలెక్టర్కు ఎన్యుమరేషన్ పత్రాలు అందజేసిన బీఎల్వోలు



**మెదక్, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

సమగ్ర ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేశ్కు బీఎల్వోలు శనివారం ఎన్యుమరేషన్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తహసీల్దార్ సింధు రేణుకతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా జువ్వాడి నర్సింగారావు జన్మదిన వేడుకలు

**మల్లాపూర్, జూలై04 (తెలంగాణ వాణి)**

మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పుంద్ర శ్రీనివాసరెడ్డి,తోట రవీందర్, మరిపెల్లి మల్లయ్య,రాకేష్ తో పాటు పలుగ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలను నిర్వహించారు.

## నిరుపేదలకు వరప్రదాయని ముఖ్యమంత్రి సహాయ నిధి,

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**91 మంది లబ్ధిదారులకు 39 లక్షల 42 వేల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ**



**పటాన్ చెరు, జూలై 4, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదలకు వరప్రదాయని గా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 91 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 39 లక్షల 42 వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలకు అత్యవసర వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఇతర క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అనేక నిరుపేద కుటుంబాలు ఆర్థిక భారం నుంచి ఉపశమనం పొందుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను చేరవేయడం లో కట్టుబడి ఉన్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధి ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని వారి గడప వద్దకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అంశంలో దళారులను ఆశ్రయించ వద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీకాంత్, నారాయణరెడ్డి, దుర్గారెడ్డి, రామచందర్, మేరాజ్ ఖాన్, వెంకటేష్, వెంకటేష్ నాయక్, నిజాముద్దీన్ బాబా, సల్మాన్, వినోద్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రైతుల సమస్యపై స్పందించిన వోడితల ప్రణవ్



**జమ్మికుంట, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

కోరపల్లి గ్రామ రైతులు వ్యవసాయ భూములకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉండటంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇటీవల కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వోడితల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రణవ్ శనివారం గ్రామ శివారులోని వ్యవసాయ రహదారిని పరిశీలించి, సమస్య పరిష్కారం కోసం సంబంధిత డీఈ, ఏఈలతో మాట్లాడారు. రహదారి అభివృద్ధి పనులకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని పరశురామ్‌రావు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్



**మల్లాపూర్, జూలై 4 (తెలంగాణ వాణి):**

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట, రాఘవపేటతో పాటు 13 గ్రామాల లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను అందజేస్తూ, ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్, నేరెళ్ల మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల జూనియర్ కళాశాలల్లో ఖాళీల భర్తీకి జూలై 6న స్పాట్ కౌన్సిలింగ్

**లక్షెట్టిపేట, జూలై 4 (తెలంగాణ వాణి):**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 6న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్ సమన్వయకర్త, ప్రిన్సిపాల్ రామ కళ్యాణి తెలిపారు. బాలికలకు లక్షెట్టిపేట గురుకుల జూనియర్ కళాశాలలో, బాలురకు జైపూర్ గురుకుల జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. అర్హులైన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, వాటి జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు. ఎస్ఎస్సీ/ సీబీఎస్ఈ/ ఐసీఎస్ఈలో 2026లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత గురుకుల కళాశాలలను సంప్రదించాలని సూచించారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు “దొడ్డి కొమురయ్య”:జిల్లా కలెక్టర్

**మంచిర్యాల,జూలై 04 (తెలంగాణ వాణి):**

నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతి ఉత్సవాలకు వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం వీరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి - తపస్

**నారాయణఖేడ్ :నిజాంపేట్ జులై 04 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘంమండల అధ్యక్షులు. వడ్ల విష్ణు కుమార్ మండల ప్రధాన కార్యదర్శి కాశీనాథ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు రాష్ట్రంలోని అన్ని మండలాలలో ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలైన పిఆర్సి అమలు, పెండింగ్ డీఏల ప్రకటన, ఈ కుబేర్ లో పేరుకుపోయిన బిల్లుల కు సత్వరం నిధులు మంజూరు చేయడం, పెన్షనర్లకు అన్ని రకాల పెండింగ్ బిల్లుల కు నిధుల మంజూరు, సిపిఎస్ రద్దు, కేజీబీవీ,మోడల్, గురుకుల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారం తోపాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కొరకు సత్వరమే గ్రాంట్ల మంజూరు వంటి సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం తపస్ నిజాంపేట్



మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేయమైనది. ఈ కార్యక్రమంలో,లక్మణ్ రాజు. సతీష్ తదితరులు పాల్గొన్నారు

## మసిరెడ్డి తండాలో సేవా కార్యక్రమాల్లో టి.ఆర్. అసోసియేట్స్.

**హుస్నాబాద్ జూలై 04 (తెలంగాణ వాణి ఆర్ సి)**

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని మసిరెడ్డి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టి.ఆర్. అసోసియేట్స్ అండ్ ఇంజినీర్స్ హుస్నాబాద్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్స్, పలకలు పంపిణీ చేయడంతో పాటు గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయానికి ఇంజినీర్ మాలోత్ రఘుపతి బీరువాను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూడవత్ మనమ్మ మోహన్, ఉప సర్పంచ్ మాలోత్ జగన్, అక్కన్నపేట మండల విద్యాశాఖ అధికారి జి. రంగా, మాజీ ఎంపీపీ లక్ష్మి భీలు నాయక్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ




టీచర్, ఆయాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**

**మంచిర్యాల,జూలై 04 (తెలంగాణ వాణి):**

ఎల్లంపల్లి పరిధిలోని నీటి శుద్ధి కేంద్రాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం ఎల్లంపల్లి సెగ్మెంట్ గుడిపేట నీటి శుద్ధి కేంద్రాన్ని ఈఈ (గ్రిడ్ ఎంబీ) కె. మధుసూదన్, హాజీపూర్ తహసీల్దార్ పుష్పలత, డీఈఈ, ఏఈఈలు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనప కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించేందుకు నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఫిల్ట్రేషన్, క్లోరినేషన్, నీటి నాణ్యత పరీక్షలు, పంపింగ్ వ్యవస్థ, నిల్వ సామర్థ్యం, విద్యుత్ సరఫరా, నిర్వహణపై అధికారులు సమగ్ర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, యంత్రాల నిర్వహణ, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, నీటి నాణ్యత పరీక్షల



నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన త్రాగునీరు అందేలా అన్ని ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వివిధ ఏజెన్సీల ద్వారా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నియామక విధానం, విధుల నిర్వహణ, హాజరు, వేతనాల చెల్లింపు, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్లాంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు నూతన భవనాన్ని పరిశీలించిన డీఎల్ఎస్ఏ చైర్మన్ నిర్మల



**మందమర్రి, జూలై 04 (తెలంగాణ వాణి విలేకరి)**

మందమర్రిలో ప్రారంభాని కి సిద్ధంగా ఉన్న నూతన కోర్టు భవనాన్ని శనివారం జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్ నిర్మల సందర్శిం చారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభా గాలను పరిశీలించి, ప్రారం భానికి ముందుగా చేపట్టా ల్సిన ఏర్పాట్లపై సంబంధి త అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. న్యాయవాదులకు, ప్రజ లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బార్ అసో సియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, సీనియర్ న్యాయవాదులు సం ధాని,మేకల రాజన్న, ఆర్.ఆర్. రాములు, సత్తన్న, సదయ్య, రమణ, కిన్నెర శ్రీనివాస్, రంజిత్ గౌడ్, కట్ల శ్రీనివాస్, అయిల్ల లక్ష్మణ్‌తో పాటు మందమర్రి మండలానికి చెందిన న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కీలక తీర్మానాలు

**-18 అంశాలకు ఆమోదం..మొక్కల కొనుగోలుపై నిర్ణయం వాయిదా**

**రామకృష్ణాపూర్,జూలై 04 (తెలంగాణ వాణి):**

క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ సంధ్యారాణి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మొత్తం 20 అంశాలతో కూడిన ఎజెండాను పరిశీలించగా, 18 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మొక్కల కొనుగోలుకు సంబంధించిన రెండు అంశాలపై ఖచ్చితమైన అంచనాలు సిద్ధం చేసి తదుపరి సమావేశంలో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. సమావేశంలో వర్షాకాల అత్యవసర రహదారి మరమ్మతులు, టౌన్ లెవల్ ఫెడరేషన్ ద్వారా కార్మికుల నియామకం, నర్సరీ నిర్వహణ, ఓపెన్‌కాస్ట్ మట్టి రవాణా, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్, నీటి సరఫరా మరమ్మతులకు అవసరమైన సామగ్రి కొనుగోలు, చైన్‌సా, పోర్టబుల్ వాటర్ పంపు, బ్యాక్‌హో లోడర్ కొనుగోలు, పారిశుద్ధ్య కార్మికుల నియామకం, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు తదితర అంశాలకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ సరిత,




కమిషనర్ మారుతి ప్రసాద్, కౌన్సిల్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పెద్దమ్మ ఆలయ ప్రతిష్టాపన

**పటాన్ చెరు/ పెద్ద శంకరం పేట, జులై 4, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

మెదక్ జిల్లా పెద్ద శంకరం పేట మండలం విరోజిపల్లి గ్రామంలో ఏకాహినిక పెద్దమ్మ తల్లి, శిఖర, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామ ముదిరాజ్ సంఘ పెద్దల సహకారం తో శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహ వచనం, వాస్తు, నవగ్రహ పూజ, యోగిని, క్షేత్ర పాలక, ఇత్యాది పూజలు నిర్వహించి, ప్రతిష్టాపన మూర్తులను జల, దాన్యధివాసములు, హోమం, ద్రూక్ బలి, నేత్రోన్మిలం, పూర్ణాహుతి , కార్యక్రమాలు అత్యంత ఉల్లాసంగా పండగ వాతావరణం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పూర్హోతులు గుడి. చంద్రశేఖర్ వైదిక నిర్వహణ లో కొనసాగింది. అనంతరం ఆలయ సమీపం లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ మన్నే కృష్ణ. డాక్టర్ బి .రవీందర్. దాచ. వీరేశం, అమర్ సేటు, బాదినేపల్లి. శివ కుమార్. నక్క నరసింహులు, డీలర్. సాయిలు. బాలరాజు, ముదిరాజ్ సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో లో మహిళలు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జూలై 4 (తెలంగాణ వాణి రిపోర్టర్):**

బీరంగూడ డివిజన్ పరిధిలోని సిద్ధార్థ కాలనీ, ప్రణీత్ కౌంటీ మిత్రవిహార్ కాలనీలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం పర్యటించి స్థానికులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రీన్ మెడోస్, మిత్రవిహార్ కాలనీల పరిధిలోని సుమారు 4,745 గజాల స్థలంలో ఆధునిక సౌకర్యాలతో పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఓపెన్ జిమ్, సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హ ఓటరు పాల్గొని స్థానికంగానే ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, డిఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏడిఈ సంజయ్, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణ, మల్లేష్, సీనియర్ నాయకులు కృష్ణ, గోపాల్, జగదీష్, తులసి రెడ్డి, శ్రీకాంత్, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**జమ్మికుంట, జూలై 4 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశయ్య ప్రజాసేవ, నిజాయితీ, పరిపాలనా దక్షత, ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, కౌన్సిలర్లు చందా రాజు, దిడ్డి కోమల, ఒగ్గు రమేష్, గుర్రం కావ్య, లక్ష్మణ్, కొలుగూరి సురేష్, పొనగంటి విష్ణు, యాట్ల సునీత అశోక్, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, మున్సిపల్ అధికారులు జేఏవో రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ (ఇన్‌చార్జ్) ఇల్లందుల రమేష్, దీపిక, టీపీబీవో, ఎం శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ , వార్డు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యువెలరీ దుకాణాల్లో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక తనిఖీ: ఎస్ఐ శ్రీధర్




**రామకృష్ణాపూర్, జూలై 04 (తెలంగాణ వాణి):**
రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ పట్టణంలోని పలు జ్యువెలరీ దుకాణాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, రికార్డింగ్ సామర్థ్యం, కెమెరాల కవరేజీని తనిఖీ చేసి, ప్రతి జ్యువెలరీ దుకాణంలో నాణ్యమైన సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి అవి 24 గంటల పాటు నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని యజమానులకు సూచించారు. అలాగే డీవీఆర్ రికార్డింగ్‌ను భద్రంగా భద్రపరచాలని, భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, నేరాల నివారణలో వ్యాపారుల అప్రమత్తత కూడా కీలకమని ఎస్ఐ పేర్కొన్నారు.

## బీఎల్ఓలకు యాప్ వినియోగంపై శిక్షణ



**టేకులపల్లి, జూలై 4 (తెలంగాణ వాణి):**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ముత్యాలంపాడు ఎక్స్‌రోడ్ రైతు వేదికలో శనివారం బీఎల్ఓలకు అవగాహన, శిక్షణ సదస్సు నిర్వహించారు. ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, ఫారాల నింపే విధానం, బీఎల్ఓ యాప్‌లో సమాచారాన్ని డిజిటలైజ్ చేసే ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. ఫారాలను నిర్ణీత గడువులోగా సేకరించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రం, సూపర్వైజర్లు, 45 మంది బీఎల్ఓలు పాల్గొన్నారు.

## విశాలభారతి హైస్కూల్ లో ఘనంగా వనమహోత్సవం



**చౌటుప్పల్, జూలై 4(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ లోని విశాల భారతి హైస్కూల్లో శనివారం ఘనంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 12వ వార్డ్ కౌన్సిలర్ పాక చిరంజీవి, పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి చిరంజీవి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఉద్భవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ముత్యం శ్రీనివాస్, ఉపాధ్యాయునీ ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## రైతులకు ఉచితంగా పత్తి విత్తనాల పంపిణీ



**చౌటుప్పల్, జూలై 4 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
: జాతీయ పత్తి ఉత్పాదకత మిషన్‌లో భాగంగా చౌటుప్పల్ మండలంలోని రైతు వేదికలో శనివారం రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ, రైతులు సూచించిన పద్ధతుల్లో పత్తి సాగు చేపట్టి శాస్త్రీయ విధానాలను పాటించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి వ్యవసాయ అధికారుల సాంకేతిక సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్ రాకేష్ రెడ్డి , ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు

## డీఎఫ్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిద్ధార్థ విక్రమ్‌సింగ్

**లక్ష్మీదేవిపల్లి, జూలై 04 (తెలంగాణ వాణి)**



భద్రది కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్ఓ)గా సిద్ధార్థ విక్రమ్ సింగ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఆయన తన ఛాంబర్‌లో పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అటవీ శాఖాధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక విస్తరణ కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాన్ని కాపాడేందుకు చర్యలు చేపడతామన్నారు. వన్యప్రాణుల సంరక్షణ, అటవీ భూముల పరిరక్షణ, ప్లాంటేషన్, సిబ్బంది పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అటవీ ప్రాంతంలో ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ సంపద సంరక్షణకు అందరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎఫ్‌డీఓ మంజుల, పాల్వంచ వైల్డ్‌లైఫ్ ఎఫ్‌డీఓ భూక్య బాబు, ఎఫ్‌డీఓ కృష్ణప్రసాద్, ఇల్లందు ఎఫ్‌డీఓ కరుణాకరచారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.ఎస్.ఎన్.మూర్తి, రేంజర్ శ్రీనివాసరావు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, ఎఫ్‌బీఓలు తదితరులు పాల్గొన్నారు.

## వారణాసి సీఎంపిఎఫ్ బోర్డు సమావేశంలో కార్మికుల ప్రయోజనాలపై గళం విప్పిన బిఎంఎస్

**కీలక అంశాలపై యాజమాన్యాన్ని నిలదీసిన బిఎంఎస్ నేత లక్ష్మారెడ్డి**

**కొత్తగూడెం సింగరేణి, జూలై 04 (తెలంగాణ వాణి)**
వారణాసిలో శుక్రవారం జరిగిన సీఎం పిఎఫ్ బోర్డు సమావేశంలో బిఎంఎస్ ప్రతినిధులు కె.లక్ష్మారెడ్డి, ఆశిష్ మూర్తి కార్మికుల సంక్షేమం, సీఎం పీఎఫ్ వ్యవస్థ బలోపేతం, పారదర్శకతకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా వారు అనేక ముఖ్యమైన అంశాలను వినిపించడం జరిగింది. ప్రధానంగా కార్మిక వర్గానికి కీలక అంశాలుగా ఉన్న పెన్షన్ ఫండ్ స్థిరత్వంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. సీఎం పీఎఫ్ పెన్షన్ ఫండ్ స్థిరత్వం కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జరుగుతున్న కాలయాపన పట్ల బిఎంఎస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని ఆ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. పూర్తికాల సీఎం పిఎఫ్ కమిషనర్‌ను వెంటనే నియమించాలని సూచించారు. అలాగే దానికి పూర్తి కాల (రెగ్యులర్) కమిషనర్ లేకపోవడం వల్ల అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని వివరించారు. వెంటనే శాశ్వత కమిషనర్‌ను నియమించాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా సీఎంపిఎఫ్ అడ్వాన్స్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.
అడ్వాన్స్‌ల కోసం ఉద్యోగులు అనవసరంగా పలు పత్రాలు





సమర్పించాల్సిన పరిస్థితిని తొలగించి స్వీయ ధృవీకరణ ఆధారంగా అడ్వాన్స్‌లను మంజూరు చేసే విధానాన్ని అమలు చేయాలని కోరారు. సుమారు 6.5 లక్షల మంది సీఎం పిఎఫ్ పెన్షనర్లకు సంబంధించిన సేవలను సులభతరం చేయడానికి ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని బిఎంఎస్ ప్రతినిధులు కోరారు. అయితే సీఎంపీఎఫ్ నిధులను విదేశీ బ్యాంకులో ఎందుకు కొనసాగిస్తున్నారు? సదరు నిధులకు కస్టోడియన్‌గా డచ్ బ్యాంక్ అనే విదేశీ బ్యాంకును కొనసాగిస్తున్న నిర్ణయాన్ని ఆ యూనియన్ ప్రతినిధులు ప్రశ్నించారు.
ఈ అంశంపై అధికారులు ఇది చాలా కాలంగా కొనసాగుతున్న విధానమే” అని సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించారు. కాగా దీనిపై ఆ యూనియన్ సీనియర్ నేత కె. లక్ష్మారెడ్డి స్పందిస్తూ,”చాలా కాలంగా కొనసాగుతుందనే కారణంతో అదే విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం ఏమిటి? అని ప్రశ్నించారు. భారతదేశంలోని ఈపీఎఫ్ వంటి సంస్థల నిధులు భారతీయ బ్యాంకుల ద్వారానే నిర్వహించబడుతున్నప్పుడు సీఎం పిఎఫ్ నిధులను మాత్రం విదేశీ బ్యాంకు కస్టడీలో ఉంచడంలో ఆంతర్యం ఏమిటి? లక్ష్మారెడ్డి సూటిగా ప్రశ్నించారు. భారతీయ బ్యాంకుకు మార్చకుండా అడ్డుకునే నిబంధనలు ఏమైనా ఉన్నాయా?” అని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఈ కీలక అంశంపై సమావేశంలో పాల్గొన్న వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యాన్ని ప్రశ్నించడంలో ముందుకు రాకపోవడం విచారకరమని బిఎంఎస్ అనుబంధ ఏపీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి మాధవ నాయక్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన పడగరాయగుట్ట బ్రహ్మోత్సవాలు

**హుజూర్ నగర్ జులై 4 తెలంగాణ వాణి**
ముక్యాల కెనాల్ కాలువకు అతి సమీపాన పచ్చని ప్రకృతి స్వచ్ఛమైన గాలి. ఆహ్లాదకరమైన ప్రాంగణమునందు. గుట్టమీద స్వయంగా వెలిసిన పడగరాయగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి” 4వ వార్షికోత్సవం” అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ వారు. అర్చకులు మంత్రోత్సవంతో ప్రారంభించారు ప్రతి సంవత్సరం లాగానే భక్తులతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది విద్యుత్ దీపాలతో పడగరాయి గుట్ట వెలుగు విరజిమ్ముతు భక్తుల్ని ఆకర్షిస్తూ ఉంది ఎంత చూసినా తనివి తీరని ఆలయ ప్రాంగణం. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మాట్లాడుతూ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు అత్యంత వైభవంగా ప్రారంభమైన ఈ వేడుకను భక్తులు



తిలకించి తమ మొక్కుబడును కోరికలు తీర్చుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు అర్చకులు భక్తులు పాల్గొన్నారు

## విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయం...

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు
- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల,జూలై 04 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఆద్వర్యంలో రూ. 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వైఐఐఆర్ఎస్) నిర్మాణానికి శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిలుగా హాజరై శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వేములవాడ నియోజకవర్గానికి ఒక మణిహారంగా నిలుస్తుందని తెలిపారు. త్వరలోనే చందుర్తి – మోత్కూరావు పేట రోడ్డుకు భూమి పూజ చేసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమూల మార్పులు చేస్తున్నారని వివరించారు. పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచారని గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందజేస్తున్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 2600 మంది విద్యార్థులు చదువుతారని, భవన నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తారని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి ఇచ్చిన వారి సహకారం మరువలేనిదని కొనియాడారు. ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రుద్రంగిలో 10 ఎకరాల్లో రూ. 46 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి టెండర్లు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. ఆరు కోర్సులు.. 200 పైగా విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. మండేపల్లిలో ఇప్పటికే కొనసాగుతుందని వివరించారు. హైదారాబాద్, డిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ఇటీవల ఆరుట్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో వసతులు, విద్యా బోధనపై తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. త్వరలో వేములవాడ నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. భీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలకు సాగు నీరు అందించే ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మధ్య మానేరు ముంపు గ్రామాల ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో గత యాసంగి సీజన్ కంటే ఈ ఏడాది దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ఎక్కువ చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మర్రిపల్లిలో 40 ఎకరాల స్థలంలో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయనున్నామని, దీంతో రైతులకు భూసార పరీక్షలు చేసేందుకు ఉపయోగపడుతుందని, విత్తనాలు ఇతర సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. రాజన్న ఆలయాన్ని రూ. 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.





ఆగమ శాస్త్రం ప్రకారం శృంగేరి పీఠాధిపతుల సూచనలతో అభివృద్ధి విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే 40 ఎకరాల్లో అత్యాధునిక గోశాల నిర్మాణం చేయనున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని ఆలయాలను అభివృద్ధి పనులు చేయిస్తున్నారని తెలిపారు. ప్రధాన రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో నేతన్నలకు కోటి ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. రూ. 300 కోట్ల బకాయిల విడుదల చేశామని గుర్తు చేశారు. వేములవాడ మూల వాగుపై బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్ (హ్యామ్) కింద వేములవాడ – సిరికొండ మార్గం, ఇతర చోట్ల రోడ్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. మధ్య మానేరు ముంపు గ్రామాల వాసుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడానని గుర్తు చేశారు. జిల్లాలో నూతన గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు స్థలాలు గుర్తిస్తున్నారని తెలిపారు. రూ. 1000 కోట్ల నిధులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రాంతంలో చేయిస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని, జిల్లా పురోగతిలో భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలువు నిచ్చారు.

**అన్ని వసతులతో విద్యాలయం :**
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....వేములవాడ నియోజకవర్గంలో అన్ని వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర దేశాలు, ప్రాంతాల్లో అధ్యయనం చేయించారని పేర్కొన్నారు. మూడపల్లిలో అనువుగా ఉన్న స్థలాన్ని స్కూల్ కోసం కేటాయించామని వెల్లడించారు. వేములవాడకు దగ్గరలో ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సౌకర్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు ప్రత్యేక వసతి గదులు, డైనింగ్ హాల్, ల్యాబ్ లు, అత్యాధునిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించే కామన్ మెనూ ప్రకారం ప్రకటించారని, ప్రతి వారం చికెన్, మటన్, ఇతర ఆహార పదార్థాలను పక్కాగా అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు తనిఖీ చేసి, భోజనం, వసతులు పరిశీలించి.. వారితో కలిసి భోజనం చేసి నివేదిక ఇస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో 61 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మంచి ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎండీ గణపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేయగా, 60 చోట్ల పనులు మొదలు అయ్యాయని తెలిపారు. జిల్లాలో దాదాపు 18 నెలల్లో పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుందరెడ్డి, టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎస్ఈ రవీందర్, ఈఈ అశోక్ కుమార్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసిల్దార్ భూపతి, ఏఈ శ్రీకాంత్, సర్పంచ్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన అవసరం జూనియర్ సివిల్ జడ్జ్ లు డి.ప్రీతి,బి.రాజేశ్వర్

**తిమ్మాపూర్:జులై 04 (తెలంగాణ వాణి విలేకరి)**
తిమ్మాపూర్ గ్రామము లోని మహాత్మ జ్యోతి బా పూలే (బాలికల) కళాశాల లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కే రాణి ఆదేశాలకు అనుగుణంగా జూనియర్ సివిల్ జడ్జిలు బానోత్ రాజే శ్వర్,దామెర్ల ప్రీతి కళాశాల ను సందర్శించి భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కులు మరియు విధులు గురించి తెలియజేశారు,సమాజంలో సమానత్వం గురించి,మన ల్ని మనం రక్షించుకోవడానికి ఏర్పాటు చేసుకున్నదే చట్ట ము అని ఆ చట్టం గురించి తెలుసు కోవాల్సిన బాధ్యత విద్యార్థి దశలో ముఖ్యమైనది అని తెలియ జేశారు. ఈ సందర్భంగా పలు చట్టాలపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా కళాశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తనిఖీ చేశారు ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొ న్నారు ఇట్టి కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి భానోత్ రాజేశ్వర్ తో పాటు అదనపు జూనియర్ సివిల్ జడ్జి దామెర్ల ప్రీతి,లీగల్ ఏ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, శ్రీపతి భావన,ఎల్ ఎం డి కాలనీ పోలీస్ స్టేషన్ సిఐ రమేష్,కళాశాల ప్రధానో పాధ్యా యురాలు సరిత బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చకినివీడు ప్రాథమిక పాఠశాలను సందర్శించిన హెచ్‌ఆర్‌ఎఫ్ జాతీయ కార్యదర్శి పర్వతం రాజేశ్వరి



**మధిర, జూలై 4 (తెలంగాణ వాణి):**
ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం చకినివీడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి పర్వతం రాజేశ్వరి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం, స్నాక్స్ సకాలంలో అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందించే పోషకాహారం సక్రమంగా అందుతున్నదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాఠశాల, అంగన్‌వాడీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలకు సూచించారు.

## జువ్వాడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ రఘు

**మెట్‌పల్లి, జూలై04 (తెలంగాణ వాణి)**
పట్టణంలోని వై కన్వెన్షన్ లో శనివారం రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు జన్మదిన వేడుకల్లో నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ చిట్నేని రాఘవేందర్రావు (రఘు) పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఆయన వెంట మహమ్మద్ అజారుద్దీన్,రెండ్ల రాజన్న,నాని,సోమిరెడ్డి ప్రశాంత్,కోరుట్ల రాజు,పశుల శివ,నాగరాజు,ప్రణయ్ ఉన్నారు.



# బేబీ బంప్‌తో వర్కౌట్ చేస్తున్న సమంత



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న తాజా ఫోటో డంప్‌లో వర్కౌట్ చేస్తున్న వీడియో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా వీడియోలో ఆమె లుక్‌పై నెట్టింట విస్తృతంగా చర్చ జరుగుతోంది. తాజా వీడియోలో సమంత జిమ్‌లో అప్పర్ బాడీ వ్యాయామాలు చేస్తూ కనిపించింది. ఫిట్‌నెస్‌కు ఎప్పుడూ ప్రాధాన్యం ఇచ్చే సమంత, కఠినమైన వ్యాయామాలను ఎంతో నిబద్ధతతో పూర్తి చేస్తున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ప్రతి సెట్ అనంతరం కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటూ మళ్లీ వ్యాయామం కొనసాగించింది. అయితే, ఈ వీడియో నేపథ్యంలో సోషల్ మీడియాలో సమంత వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక ఊహాగానాలు కూడా వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆమె గర్భవతిగా ఉన్నారనే ప్రచారం కొద్ది రోజులుగా జరుగుతూ రాగా, దీనిపై సామ్ క్లారిటీ ఇచ్చింది. ఇటీవల మా ఇంటి బంగారం సక్సెస్ మీట్‌లో తాను ప్రెగ్నెంట్ చెప్పుకొచ్చింది. అయితే ఫిట్‌నెస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భధారణ సమయంలో వ్యాయామం చేయాలనుకునే వారు తప్పనిసరిగా వైద్యుల సూచనలు, పర్యవేక్షణలోనే తగిన వ్యాయామాలు చేయాలి. ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిస్థితి భిన్నంగా ఉండటంతో, ఒకరికి అనుకూలమైన వ్యాయామం మరొకరికి సరిపోవాల్సిన అవసరం లేదు. మరోవైపు, సమంత తన కెరీర్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతోంది. నటిగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ కొత్త అడుగులు వేస్తూ విభిన్న కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంపై దృష్టి సారిస్తోంది. ప్రస్తుతం ఆమె పంచుకున్న ఫిట్‌నెస్ వీడియో మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల ప్రశంసలు అందుకుంటోంది.

# 'బ్లాస్ట్' దర్శకుడితో సినిమా?



తమిళ యాక్షన్ థ్రిల్లర్ 'బ్లాస్ట్' చిత్రంతో తొలి ప్రయత్నంలోనే టాలెంటెడ్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు సుభాష్ కె రాజ్. అర్జున్, అభిరామి, ప్రీతి ముకుందన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించింది. ప్రస్తుతం ఓటీటీలో సైతం ఆదరణ చూరగొంటున్నది. దర్శకుడు సుభాష్ కె రాజ్ ఎంచుకున్న కాన్సెప్ట్, మేకింగ్‌స్టైల్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. ఈ యువ దర్శకుడితో హీరో నాని ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొస్తున్నాయి. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన రానుందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇదిలావుండగా నాని తాజా చిత్రం 'ది ప్యారడైజ్' షూటింగ్ తుదిదశకు చేరుకుంది. ఆగస్ట్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత ఆయన సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే.



# సుకుమార్ - దేవిశ్రీ ప్రసాద్ కాంబోకి బ్రేక్.. రామ్ చరణ్ సినిమా నుండి డీఎస్పీ ఔట్?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, క్రేజీ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రూపుదిద్దుకోబోతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక పాన్-ఇండియా చిత్రం ఆర్‌సి17 మ్యూజిక్ డైరెక్టర్ మార్పుకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక సంచలన వార్త చక్కర్లు కొడుతోంది. ఈ భారీ ప్రాజెక్ట్ నుండి సుకుమార్ ఆస్థాన సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తప్పుకున్నట్లు ఫిలిం నగర్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'రంగస్థలం' తర్వాత రాబోతున్న సినిమా కావడంతో, దేవిశ్రీ ఈ ప్రాజెక్ట్‌లో లేరనే ప్రచారం మెగా అభిమానులతో పాటు సినీ ప్రియులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ షాకింగ్ మార్పు వెనుక ఇటీవల విడుదలైన 'పుష్ప 2: ది రూల్' చిత్రం సమయంలో తలెత్తిన కొన్ని క్రియేటివ్ డిఫరెన్సెస్ ఉన్నట్లు తెలుస్తోంది. పుష్ప 2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (దీ+వీ) మరియు రీ-రికార్డింగ్ పనులలో అనుకున్న సమయానికి అవుట్‌పుట్ రాకపోవడం, ఆ కారణంగా ఇతర మ్యూజిక్ డైరెక్టర్ల సేవలను సుకుమార్ ఉపయోగించుకోవాల్సి రావడం వంటి పరిణామాల వల్లే దేవిశ్రీతో సుకుమార్ బంధానికి బ్రేక్ పడిందని ఇండస్ట్రీ టాక్. ఈ క్రమంలోనే దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో సరికొత్త సంగీతాన్ని అందించేందుకు బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ శాశ్వత్ సచ్‌దేవ్‌తో పాటు కోలీవుడ్ యంగ్ సెన్సేషన్స్ హర్షవర్ధన్ రామేశ్వర్ లేదా సాయి అభ్యంకర్ ల పేర్లను సుకుమార్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2024 హోలీ సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటించినప్పుడు పోస్టర్‌పై దేవిశ్రీ ప్రసాద్ పేరే ఉన్నప్పటికీ, తాజా మార్పులపై మైత్రీ మూవీ మేకర్స్ లేదా సుకుమార్ టీమ్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం సుకుమార్ స్క్రిప్ట్ వర్క్‌ను పక్కాగా సిద్ధం చేసే పనిలో ఉండగా, రామ్ చరణ్ తన ప్రస్తుత చిత్రం 'పెద్ది' పూర్తయిన తర్వాత దసరా సీజన్ ముగిశాక ఈ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే అవకాశం ఉంది, అప్పటివరకు ఈ మ్యూజిక్ డైరెక్టర్ సస్పెన్స్‌కు తెరపడకపోవచ్చు.

# మళ్లీ గ్యాప్ తీసుకుంటే మా ఇంటికొచ్చి కొట్టండి



అక్కినేని కుటుంబం నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఇప్పటివరకు ఆశించిన స్థాయి విజయం అందుకోలేకపోయినా, కొత్త ఉత్సాహంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం లెనిన్ జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అఖిల్ తన కెరీర్, మూడు సంవత్సరాల విరామం, భవిష్యత్ ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు సంవత్సరాలుగా తన నుంచి సినిమా రాకపోవడంతో అభిమానులు నిరాశ చెందారని అఖిల్ అన్నారు. ఇంత పెద్ద గ్యాప్ వచ్చినందుకు ముందుగా అభిమానులందరికీ క్షమాపణలు చెబుతున్నాను. కానీ ఇకపై సినిమాల మధ్య ఇంత విరామం ఉండదు. వరుసగా సినిమాలు చేస్తాను. ఒకవేళ మళ్లీ ఇంత సమయం తీసుకుంటే మా ఇంటికొచ్చి నన్ను కొట్టండి. ఆ బాధ్యతను నేనే తీసుకుంటున్నాను అంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. 'లెనిన్' విడుదలైన వెంటనే ఇప్పటికే విన్న పలు కథల్లో మంచి ప్రాజెక్టులను ఎంపిక చేసి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయనున్నట్లు వెల్లడించారు. గత చిత్రం ఏజెంట్ తర్వాత ఎందుకు కనిపించలేదన్న ప్రశ్నకు కూడా అఖిల్ సమాధానం ఇచ్చారు. సినిమా విడుదలైన మూడు నెలల తర్వాత ప్రమాదవశాత్తూ బాత్రూమ్‌లో జారి గాజు ముక్కలపై పడటంతో ఎడమ చేతికి తీవ్ర గాయమైందని తెలిపారు. ఆ ప్రమాదం కారణంగా రెండు శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చిందని, మొత్తం 48 కుట్లు పడ్డాయని చెప్పారు. ఆ గాయం నుంచి పూర్తిగా కోలుకోవడానికి దాదాపు 16 నెలలు పట్టిందని, అనంతరం సరైన కథ కోసం కూడా కొంత సమయం కేటాయించాల్సి వచ్చిందని వివరించారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన 'లెనిన్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో కూడా అఖిల్ భావోద్వేగంగా మాట్లాడారు. ఈసారి నేను ఎక్కువగా మాట్లాడను. నా సినిమానే మాట్లాడుతుంది. గత కొద్ది రోజులుగా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నా, అభిమానుల ప్రేమ, ఉత్సాహం నాకు కొత్త శక్తిని ఇచ్చాయి. ఈసారి నన్ను నమ్మండి అని ఆయన అన్నారు. దర్శకుడు మురళీ కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న 'లెనిన్'లో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ చిత్రంతో అఖిల్ తన కెరీర్‌లో బలమైన విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com